# ర్యాగింగ్

## "బీయార్"

**బండికి టైమయిపోతోంది. స్టేషనేమో చాలా దూరం. రిక్షా యేదయినా దొరికితే బాగుండును అనుకుంటూ హడావుడిగా వీధిని పడ్డాను.**

అర్జంటుగా ఎవరయినా ఎక్కడికయినా వెళ్ళాల్సివచ్చినప్పుడు ఒక్క మా కోలనీలోనే కాదు అస్సలు ఏ ఊళ్ళోనయినాగానీ రిక్షాలు దొరకవు. అధవా ఒక వేళ దొరికినా ఓ ముసిలాడు దొరుకుతాడు. వాడు ఏ చెట్టు నీడనో రిక్షా ఆపుకుని సీటు మీదకి ఎక్కలేక తొట్టిలోనే కూర్చుని కాళ్ళు నేలమీదకి వేలాడేసుకుని కునికిపాట్లు పడుతూ ఉంటాడు. వాడి ఎడం కాలికో కుడి కాలికో ఏదో ఒక దెబ్బతగిలిన కట్టుకూడా విధిగా వుంటుంది. చూస్తూ చూస్తూ ఇలాంటివాడి రిక్షా ఎక్కలేము. వద్దుపొమ్మని మానెయ్యలేము. తీరా ఎక్కితే ఒక్కోసారి ఇలాంటి బళ్ళకి చీటికీ మాటికీ చెయిను ఊడిపోయే రోగం కూడా వుంటూఉంటుంది. ఇక చూడండి మన అవస్థ.

భుజానికి తగిలించుకున్న ఎయిర్ బేగ్ బరువని పిస్తోంది. ఇప్పటికి ఓ అరడజను సార్లయినా భుజం మార్చి ఉంటాను. ముసిలాడిదో ముక్కాడిదో ఏదో ఒక రిక్షా దొరికితేనేచాలు. ఇవ్వేళకి అదే పదివేలు అనుకుంటూనే మా సెంటరికి వచ్చేశాను.

అబ్బే! ఇవ్వేళ ఏ దేశ నాయకుడో చచ్చేడన్నమాటే. మా సెంటర్లో రిక్షా వుంది. అదీ చీటికీ మాటికీ చెయినూడిపోయే డొక్కు బండికాదు. మాంచి కండిషన్లో. రకరకాల సింగారాల్లో. సెమీ లగ్జరీ బస్సులాగా తళ తళలాడిపోతోంది.

రిక్షా అబ్బాయికూడా ఏ ముసిలాడో! బక్కాడో కానేకాదు. మంచి పహిల్వాను లాగా వున్నాడు. మామిడి చెట్టు నీడనే బండి నిలుపుకున్నా తొట్టెలో కూచుని తన్నిపట్టి తీవిగా కూచున్నాడు. మామిడి చెట్టుకింద మహారాజులాగా కూచున్నాడు.

మీసాన్ని దువ్వుకుంటూ. కొసల్ని నాలికతో లాగి పంటికింద సుతారంగా కొరుకుతూ కాలక్షేపం చేస్తున్నాడు. పోజు చూస్తే సింహాసనంమీద చక్రవర్తిలాగే ఉన్నాడు.

కాస్త శుభ్రమయిన తలపాగా. చెమ్కీ కోటూ తగిలిస్తే భువన విజయ సభలకి శ్రీకృష్ణదేవరాయలుగా పనికొస్తాడు.

తిమ్మరుసు ఉంటాడు కాబట్టి ఎటుదిరిగీ రాయలవారికి పెదవి విప్పాల్సిన అవసరమే ఉండదుకదా! పైగా ప్రభువు మితభాషి. కునికిపాట్లు పడకుండా కూర్చోగలిగితే చాలు బాగానే ఉంటుంది. వీడికి కునికిపాట్లు పడడంలేదు. ప్యాసింజర్లు కూచునే సీటుమీద తను కూచుని. తొక్కేటప్పుడు తను కూచునే సీటుమీదకి కాళ్ళు పడే అలవాటు ఉన్నట్టే లేదుకదా!

ఇప్పుడు నేను వెడుతున్నది ఎలాగూ అటువంటి సభకే కాబట్టి పోనీ తీసుకు వెడదామా ఏంటి. ఓ నూటపదహార్లూ శాలువా ఇప్పించినవాళ్ళమన్నా అవుతాం అనుకుని "అబ్బాయ్! రిక్షా!" అని పిలవబోయి నన్ను నేను తమాయించుకుని ఆగాను.

నేను వచ్చానుగదా ఇక్కడికి. మొయ్యలేక భుజం నుంచి దించుకున్న నా బ్యాగ్గు నేను ప్రయాణీకుణ్ణేనని తెలియజేస్తోంది గదా! ఎమ్.ఎల్ ఏ లెవెల్లో ఉన్న నా సంచీలాల్చీ నేను రిక్షాలెక్కే మొగాణ్ణేనని. సిటీ బస్సుల కోసం ఎదురు చూస్తూ పడి ఉండే రకాన్ని కాదనీ చెప్పక చెబుతున్నాయిగదా వీడిలో పిసరంతయినా మార్పు లేదేమి! సీటుమీద నుంచి కాలు దించలేదు. మీసం మీద నుంచి చెయ్యి తియ్యలేదు. వీడి దర్పం చూస్తూ వుంటే "నేను కూచుంటాను. నువ్వు తొక్కు" అనేట్టు వున్నాడు. అమ్మో ఎంత పొగరు వీడికి!

పైగా మనమే రిక్షాని పిలిదాము అంటే మన ఆత్రం కనిపెట్టేసి రూపాయి బాడుగకి అయిదు రూపాయలు అడుగుతారు వీళ్ళు నాకు తెలీదా!

మనం ఇలా తీవిగా నిలబడితే వాడంతట వాడుగా రిక్షాని లాక్కొచ్చి వినయంగా "అయ్యగారూ! రిక్షా!" అని అడిగితే. ఏదో ఈ రూపేణా నీకు ఓ రూపాయి డబ్బులు ముట్ట జెబుదాం అనే తప్ప. అదీ నువ్వు అడిగావు కనక. లేకపోతే నాకు రిక్షా ఎందుకోయ్. ఓ నిముషం నుంచుంటే సిటీ బస్సు రాదూ అనే పద్ధతిలో మాట్లాడితే లొంగుతాడు తప్ప లేకపోతేనా. అమ్మబాబోయ్. ఏమి రేట్లూ ఏమి రేట్లూ!

నేను ఇలా నుంచునే ఉన్నాను వాడు



ఇటీవల పిఠాపురంలో తన షష్టిపూర్తి సందర్భంగా జరిగిన పౌర సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రఖ్యాత రచయిత శ్రీసోమసుందర్. శ్రీ చాగంటి సోమయాజులు. 'కళాప్రపూర్ణ' మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి వున్నారు.



అలా కూచునే వున్నాడు.

బండికి టైమైపోతోంది. అయినా సరే వీణ్ణి నా అంతట నేను పిలవనుగాక పిలవను. ఎంత పొగరు వీడికి. ఏం అలా దెయ్యంలా కూచోబోతే వచ్చి అడక్కూడదూ! ఇంకో అయిదునిమిషాలు చూస్తాను. వీడయినా దిగిరావాలి లేదా మరో రిక్షా అన్నా రావాలి. లేకపోతే సిటీబస్సయినా వస్తుంది. ఏదీ రాదూ మరీ మంచిది. ప్రయాణమే మానేస్తాను. అంతేగాని నా అంతట నేనుగా పిలిచి వీడి రిక్షా మాత్రం ఛస్తే ఎక్కను.

ఇంకా ఏ పాటి టైముందా అని వాచీ చూసుకుంటున్నాను. పక్క సందులో రిక్షా మువ్వల గలగలలు వినిపించాయి. నేను వెనక్కి తిరిగి చూసే సరికే రిక్షా నా దగ్గరికి వచ్చేసింది. నేను కాలుతీసి రిక్షాలో పెట్టడమే తరువాయిగా ఉంది.

"బండి కావాలాండి అయ్యగారూ! ఎక్కండి."

నేను కదల్లేదు.

"ఎక్కండి అయ్యగారూ! చేసనుకేగా. రూపాయి ఇవ్వండి సాలు" దిగి జాలిగా ప్రాధేయపడుతున్నట్టుగా అడిగాడు. నాకు కావలసిన పద్ధతిలోనే అడిగాడు. అయినా నేను కదల్లేదు. కుర్ర వెధవ. పీలగా ఎలా ఉన్నాడో చూడు. నిండా నా మనవడి వయస్సు ఉంటుందో, ఉండదో. ఆడుతూ పాడుతూ హాయిగా ఏ బళ్ళోనో చదువుకోవలసిన వయసులో వీడికి ఈ దౌర్భాగ్యం ఏమిటి!

నా మొహంలో నా కళ్ళల్లో ఏ భావం కనపడిందో ఏమోగానీ –

"తొక్కగలను అయ్యగారూ! ఏం పర్లేదు. ఎక్కండయ్యగారూ!"

"నీ మొహం నువ్వేం తొక్కగలవురా!"

"లేదండయ్యగారూ! నేను తొక్కగలను. సూద్దురుగానిగా ఎక్కండి. రోజూ తొక్కుతుల్లా...." అంటూనే నా బ్యాగు రిక్షాలో పెట్టేశాడు.

మరింక నాకు అధిరోహించక తప్పింది కాదు. ఎక్కుతున్నాను.

"ఎక్కండెక్కండి. తొక్కలేకపోత దేంటి. తొక్కుతాడు. తొక్కి తొక్కి తీసికెల్తాడు సరాసరి తీసికెల్తాడు."

మామిడిచెట్టు కింద మహారాజు నాకేసి అసుస్తున్నాడు. మీసాల మీద చెయ్యి అప్పుడు తీసి ఊర్ధ్వ లోకాలు చూపిస్తున్నాడు. ఓరి వీడి వెక్కిరింపు తగులడా. నాకు వళ్ళు మండిపోయింది. ఏమయినా సరే వీడి రిక్షాలోనే వెడతాను. అని తీర్మానించేసుకుని కూచున్నాను. కుర్ర వెధవ లాగుతున్నాడు. మహారాజుగారి రిక్షానిదాటి అటువైపుకే వెళ్ళాలి. సరిగ్గా వాడు ఉన్న చోటుకి వచ్చాం.


"ఒరెదవ లంజాకొడకా! బతిమాలి బేరాలెక్కిచ్చుకుని ఎంత కాలం రిక్షా ఏస్తావురా

ధూ!" అన్నాడు.

నా మీదే ఉమ్మేసినంత కోపం వచ్చింది. ఏం చెయ్యను కసి రెండింతలయింది. విభాయించుకున్నాను.

"నీకేం బాబూ చెబుతావ్ కబుర్లు. పొద్దుటేలనుంచీ బోణీలేదు...."

ఈ సమాధానం చెబుతూనే పరుగు పరుగున రిక్షాజోరుగా లాగేసి ఇంచుమించు ఎగిరి కూచుని కడ్డీ తొక్కుడు మొదలు పెట్టాడు మా కుర్ర వెధవ.



"యీడు మా మావందయ్యగారూ! బేరం లేకపోయినా అలా బడితిలా కూచుంటాడే తప్ప బండి దిగడండి! యీడికేవండీ సంపాదిచాల్సిన అవసరంలేదు. మా అత్త ముండ ఆ యింటోనూ యీ యింటోనూ చాకిరీచేసి సంపాదిస్తుంది. యీడి ఆట ఇలా సాగుతాంది." కొంచెంసేపు మాటలు ఆపాడు. తొక్కుతున్నాడు. వొళ్ళంతా చెమటలు పట్టేశాయి. ఒగురుస్తున్నాడు.

"మరి నాకేవో అలా సాగదుగదండి! మొన్నటి యాక్సిడెంట్లో మా బాబు కుంటోడయ్యాడు. రిక్షా యెయ్యలేకపోతన్నాడు. మా యమ్మ రోగిష్టిది. యిక తప్పనిసరయి నేనే రిక్షా యెయ్యటం మొదలెట్టానండి! యీడికంతా ఏలాకోలంగా వుందండి!" మళ్ళీ కాసేపు మౌనం. తొక్కుతున్నాడు. సీటుమీద కూచోకండా అలాగే తొక్కుతున్నాడు. వగురుస్తున్నాడు. తొక్కలేక పోతున్నాడని నేను ఎక్కడ అనుకుంటానో అని కాబోలు మరి కాస్త జోరుగా తొక్కుతున్నాడు.

ఎండ మూలాని రోడ్డుమీద జనసంచారం అంతగా లేదు. లేకపోతే నేను ఇంకా బిక్కచచ్చిపోదును. ఎలకపిల్లలాగా వీడూ ఏనుగుగున్నలాగా నేనూను. సిగ్గుగానే ఉంది. అయినా ఏం చేస్తాం వాడిమీద వొళ్ళు మండ నగమూ. వీడికేదో ఓ రూపాయి ముట్టజెబుదామని నగమూ. సరే అవసరంఉండనే ఉంది. ఎక్కాక తప్పిందికాదు. వీడు మళ్ళీ మొదలుపెట్టాడు —

"ఇయ్యేల లెగిచి యెవరిమొగంచూశానో కానీ పొద్దుటేల్నించీ బోణీయే లేదండి. యినుగొచ్చి ఇంటికెళ్లిపోయి బండికి నూనిగుడ్డపొగేసి ఇప్పుడే వస్తున్నానండి! తవ బేరందొరికిందండి!" మళ్ళీ కాసేపు విశ్రాంతి ఒగుర్పు

"బేరాలు దొరక్కపోతే నూనెగుడ్డ పొగ వెయ్యడం వీళ్ళ ఆచారం కాబోలు. ఏంచాదస్తాలో యేమిటో" అని ఆలోచనల్ని వీడి నుంచి తప్పించే ప్రయత్నం చేస్తూండగా. వెనక్కాలనుంచి తరుముకొస్తున్న రిక్షా గజ్జెల చప్పుడు హయహేషలాగా వీపుమీద చరిచినట్టు వినిపించింది. వెనక్కి చూద్దును గదా మామిడి చెట్టుకింద మహారాజు దూకుడుగా వచ్చేస్తున్నాడు. ఎవరో ఆడంగులున్నట్టున్నారు బండిలో. తేలిగ్గా తొక్కేస్తున్నాడు.

"తొక్కురా యెదవ నాయాలా! తొక్కూ-నాలుగు రూపాయల బేరాన్ని రూపాయి డబ్బులకి బతిమాలి ఎక్కించుకున్నావుగా తొక్కూ!" అని వెనక నుంచి. అరుస్తూ. మా రిక్షాని తప్పించుకుని ముందుకు పోవడానికి అటూ యిటూ తంటాలుపడుతున్నాడు.

మా కుర్ర వెధవకి మాంచి ఊపు వచ్చేసింది. జోరు పెంచేశాడు. తొక్కినవాడు తొక్కినట్టున్నాడు. అస్సలు ఆపనే ఆపడం లేదు. మాటలూ మాట్లాడడం లేదు. ఒకటే తొక్కుడు. జోరుగా తొక్కేస్తున్నాడు. యీ స్పీడుకి వీడి చేతిలో హేండిలు బారే కాదు మొత్తం బండే వొణుకుతోంది. ముందుచక్రం ఏదన్నా రాయిమీదకి ఎక్కినప్పుడల్లా బండి ఇంచుమించు

స్వాధీనం తప్పుతోంది. నాకు భయం పట్టుకుంది. అసలే సిగ్గుపడి చస్తూంటే లేని పోని అప్రతిష్ఠ ఇది కూడానా. అందులోనూ వెనక్కాల బండిలో ఆడవాళ్ళున్నారు. తీరా జేసి ఇది బోల్తాకొట్టిందంటే!

"ఒరేయ్! వాణ్ణిపోనీ. మనం నెమ్మదిగా వెళ్దాంగానీ—!" అన్నాను.

"అదేం కుదరదండి! ఆణ్ణి ముందు కెళ్ల నివ్వను"

"ఏడిశావులే మొండిపట్టుదలలకి పోకు. కుర్రవెధవ్వి!"

"మీరెందుకంటయ్యగారూ! మీరు మాట్టాడకండా కూచోండి. నేను తీసు కెళ్తానుగా—" అయీనపడుతూనే నన్ను గట్టిగా కసురుకున్నాడు.

"తీసికెళ్తావండి తీసికెళ్లకే! సరాసరి స్వర్గానికే తీసికెళ్తావండి!"

అంటూ వీడి మావ మా రిక్షాకి కుడి వైపు నుంచి జొరబడిపోయాడు. మా వాడికి సైడు ఇవ్వక తప్పింది కాదు. వాడు దాటేశాడు.

ఇంక ఇప్పుడు వాణ్ణి వీడు వెంబడించడం మొదలుపెట్టాడు. "వద్దు మొర్రో" అని మొత్తుకుంటుంటే నా నోరు మూయించేస్తున్నాడు.

## కన్న/పెంపుడు తల్లి

నా మదిలో ఊహలు
ఉయ్యాలలూగుతున్నాయి!
నా హృదిలో భావాలు
నయ్యాట లాడుతున్నాయి!
నాకు కవిత్వం వ్రాయాలని ఉంది
కాని కలం నడవనంటున్నది
కాలం కదలనంటున్నది
ఎందుకో తెలుసా?
కవిత్వం అసత్యాలకు కన్నతల్లి!
ఆవేశాలకు పెంపుడు తల్లి!!

—వి. వి. సుబ్బారావు

నేను భయపడినంతా అయింది.

మున్సిపాలిటీ వాళ్ళు ఏ పంపులకోసమో రోడ్డుకి అడ్డంగా తవ్విన గాడిలో ముందు చక్రం పడడమేమిటి, బండి పెద్ద కుదుపుతో ఆగిపోవడమేమిటి. కుర్ర వెధవ కెవ్వున అరుచుకొంటూ కడ్డీమీదనుంచి జారి ఫెడలుకి తగులుకుంటూ పడడమేమిటి అంతా ఒక్క క్షణంలో జరిగిపోయింది.

రెండు తొడల మధ్యన రెండు చేతులతోనూ అదుముకుంటూ "అమ్మా అమ్మా" అని మూలుగుతూ గిలగిలలాడుతున్నాడు కుర్ర వెధవ.

'అరెరె' అంటూ నేను రిక్షాలోంచి దూకినట్టుగా దిగాను.

"దెబ్బ తగిలిందా?"

"లేదులెండి! పర్లేదు. అమ్మా. కూచోండి తీసికెళ్తాను—" అంటూ కొంచెం లేవబోయి పెద్దగా మూలుగుతూ పడిపోయాడు.

గట్టి దెబ్బే తగిలుంటుంది పిచ్చివెధవకి. ఏం చెయ్యాలి. ముఖం మీద నీళ్ళు జల్లుదామా! సోడా ఇద్దామా! కనుచూపు మేరలో షాపులూ లేవు, ఇళ్ళూ లేవు. వెధవ స్టేషను విసిరేసినట్టుగా ఊరుకి దూరంగా ఉందాయె. కంటికి కనబడుతోంది గానీ అదీ ఇక్కడికి కనీసం ఒకఅర ఫర్లాంగు దూరం ఉంటుంది. ఏం చెయ్యడానికీ పాలుపోక నానా కంగారుగానూ ఉంది నాకు. వాడి పక్కనే గొంతుకూర్చున్నాను.

మమ్మల్ని దాటి ముందుకి పోయిన వీడి మావగాడు మరి వెనక్కి తిరిగి చూశాడో. లేకపోతే వెనకాలే వస్తున్న మా రిక్షా మువ్వల చప్పుడు గొల్లుమని చప్పుడు చేసి ఆగిపోవడంతో అనుమానం వచ్చి ఆగాడో గానీ, తన రిక్షాని అక్కడే వదిలేసి వడుగు వరుగున వెనక్కి వచ్చేశాడు వస్తూనే—





## వెలువడినవి

* ఎన్. ఆర్. నంది — బ్రహ్మముడి ............ 15-00
* ఆర్. సంధ్యాదేవి — హరిప్రియ ............ 18-00
* మాలతీ చందూర్ — లావణ్య ............ 16-00
* యర్రంశెట్టి శాయి — పాఠకులున్నారు జాగ్రత్త! .... 17-00
* ప్రఫుల్ల చంద్ర — రేపటి మనుషులు (ఆంధ్రజ్యోతి సీరియల్) ..... 16-00
* ఘండికోట బ్రహ్మాజీరావు. పరుగులిడే చక్రాలు— ప్రవహించే జీవితవాహిని — 20-00
* బుచ్చిబాబు — చివరకు మిగిలేది ...... 25-00

మీరు తప్పక చదవవలసిన మా 1984 ప్రచురణలు

* మాలతీ చందూర్
  సద్యోగం .................. 15-00
  ఎన్ని మెట్లెక్కినా ............... 16-00
* మాచర్ల జయశ్యామల
  చీకటి దీపాలు ............... 15-00
  కరిగిపోయిన నీలిమేఘం ..... 19-00

పల్లవి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్, విజయవాడ-2

"…. … నలిగిపోయినయ్యా ! అం … కొడకాని ! రిక్షా ముట్టుకోవద్దురా అప్పుడే నంటె యినిపించుకోకుండా నేనె స్తా నెనేస్తానని యెగురుకుంటూ మొదలెట్టావ్! అయ్యిందా"

వీడి మాటల్లో ఆదుర్దా బాధా. కోపమూ అన్నీ కిలగాపులగంగా వినబడుతున్నాయి. ముఖంలో మాటలకి అందని ఆందోళన స్పష్టంగా కనబడుతోంది.

"ఓరి వెధవా! నువ్వు తరుముకు రాబట్టేరా యింత జరిగింది" అని తిడదామనుకున్న నా కిసి అంతా నాగొంతులోనేఆరిపోయింది.

కుర్రవెధవని రెండు చేతుల్లోకి అడ్డంగా ఎత్తుకుని తన రిక్షావైపుకి గబగబా వెళ్ళిపోతున్నాడు ఏంచెయ్యాలో తోచని నేనూ నాలుగడుగులు కూడా వేసి —

"దెబ్బ గట్టిగా తగిలినట్టుంది. ఆసువత్రికి తీసుకెడితే మంచిది" అన్నాను.

"ఆయ! అక్కడికేనండి తీసుకెళ్త




న్నాను. తవరు బాడుగిచ్చారండి!" అడిగాడు వీడు అడిగేవరకూ నాకు ఈ మాటే తోచలేదు. ఎంత వెక్కిరింపుగా అడిగాడు. అయినాసరే వీణ్ణి ఏమీఅనలేకపోతున్నాను.

బనీను జేబులోంచి పరుసుతీసి అయిదు రూపాయల కాగితం కుర్రవెధవ చొక్కా జేబులో కుక్కేశాను. చెమట అంటిన చెయ్యిని పంచికి తుడుచుకుంటూ అయిదు రూపాయలు ఇవ్వగలిగినందుకు ఆనందిస్తున్న నన్ను "అదిగో ఆ కనిపించేదే స్టేషనండి! నడిచి యెల్లిపోతే యెల్లిపోండి! లేదంటే యీణ్ణి ఆస్పత్రిలో జేర్పించి వళ్ళి వొచ్చి మిమ్మల్ని తీసకెళ్ళి టేసన్లో దింపుతాను యిక్కడే వుండండి" అని ఇళ్ళబొడిచేస్తూ మహారాజా తన రిక్షా దగ్గిరికి వెళ్ళిపోయాడు. నేను నిశ్చేష్టుణ్ణయి చూస్తూ నిలబడిపోయాను.

వాడి బండిలో ఆడవాళ్ళు అప్పటికే దిగి కంగారుగా ఇటు చూస్తూ నిలబడ్డారు. వీణ్ణి తీసికెళ్ళి అందులో పడుకోబెట్టి. బండిలాగుతూనే— "బాడుగు అక్కర్లేదమ్మగారూ! అదిగో టేసను నడిచి యెల్లిపోండి" అని చెప్పేసి ఆస్పత్రి రోడ్డుకి స్పీడుగా వెళ్ళిపోయాడు.

## నాటకరంగం

# శ్రీ టి. శివరామారావు

కృష్ణాజిల్లా ఆకివీడులో పుట్టి. ఏలూరులో విద్యాభ్యాసం చేసి రైల్వే ఉద్యోగిగా విజయవాడ చేరుకున్న శ్రీ శివరామారావు సాహిత్య జీవితంలోకి. 1947లో కథకుడిగా ప్రవేశించారు. తెలుగు స్వతంత్ర. యువ. ఆంధ్రపత్రికల్లో అడపా దడపా కథలు వ్రాసేవారు. విజయవాడ వచ్చాక మిత్రులు శ్రీ కె. వెంకటేశ్వరరావు. ప్రభ్య శ్రీరామమూర్తి. సి. నాగభూషణం లాంటి మిత్రుల సాహచర్యంతో. నాటక రంగానికి దగ్గరైనారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు ప్రేరణతో తొలి సారిగా 'ఈ లోకం' నాటకం వ్రాసి రైల్వే ఇన్స్టిట్యూట్‌లో ప్రదర్శించారు. ఇది 1951 నాటి మాట.

ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీలు ఉత్సాహంగానూ. ఉద్వేగంగాను 1960 ప్రాంతాల్లో జరిగేవి. అప్పుడే మిత్రుల ప్రోత్సాహంతో "నేరము–శిక్ష. విష ఘడియలు. రత్నగర్భ" వంటి ఉత్తమ నాటకాలు శ్రీ శివం వ్రాశారు. ఈ నాటకాలకు మాతృకలు వేరేవున్నా. తెలుగు సాంఘిక జీవనానికి. వీటిని అసాధారణ ప్రతిభతో అనువదించి. రంగస్థలానికి అనువుగా మలచారు— శ్రీ శివరామారావు. ఈ నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీల్లో ప్రదర్శింపబడ్డప్పుడు ప్రేక్షకులు విమర్శకులు వీటిని అమితంగాఆదరించారు.

"నేరము శిక్ష" నాటకరచనకు శ్రీ శివం ఉత్తమ నాటక రచయితగా 1957లో ఆంధ్ర నాటక కళాపరిషత్‌వారి బహుమతి అందుకున్నారు. 1968లో సికింద్రాబాదు. రైల్ నిలయానికి బదలీ అయ్యాక శ్రీ వి. ఆర్. కృష్ణ సాహచర్యం లభించింది.



డాక్టర్ జి. వి. కృష్ణారావు "కీలుబొమ్మలు" నాటకీకరణచేశారు. శ్రీవి. ఆర్. కృష్ణ ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘంపక్షాన ఆ నాటకాన్ని సజీవనాటకంగాప్రయోగించి అనేకసార్లు విజ్ఞుల ప్రశంసలు పొందారు. ఆంధ్రప్రదేశ్ నాటక ఎకాడమీ తరపున శ్రీ మునిమాణిక్యం కాంతం కథలలోని ఘట్టాలిమ్మఏర్చికూర్చి 'నేనూ–మాకాంతం'ని నాటకంగా మలిచారు. దీన్ని విఖ్యాత దర్శకులు శ్రీ కె. సూర్యనారాయణమూర్తి అద్భుతంగా రంగస్థలం మీద ప్రదర్శింపచేశారు.

శ్రీ శివం ప్రముఖ నవలలు యెన్నింటినో రేడియోకి శ్రవ్య నాటికలుగా మలిచి అశేషమైన శ్రోతలకు ఆప్తులైనారు. ఇందుకు శ్రీ కె. చిరంజీవి ప్రోత్సాహం కారణం.

శ్రీ శివం నివురుగప్పిన నిప్పు. తెలుగు నాటకరచనలో ఆయనదొక బాణీ. ఆయన రచనల్లో పాత్రలు. వాటి స్వరూప స్వభావాల్లో రచయిత కనపడడు. సమగ్రమైన ఇతివృత్తానికే ప్రాధాన్యత ఎక్కువ ఇచ్చే శ్రీ శివం ఇతర రచనలు "అభాగిని" కథాసాగరం వెన్నెలలో మానవుడు. (కథా సంపుటాలు) నేరము-శిక్ష. నరకం. అంతర్యాలు నవలలు కూడా వ్రాశారు. అంతకు మించి. రమణాశ్రమంలో అచలంగా వుండిపోయిన చలంగారికి ఉత్తరాల మిత్రుడుగా సాహితీ మిత్రులకు ఆప్తుడు.

—తారక రామారావు

